నేడే తొలగించబడిన 27 బీసీ కులాల సుప్రీం కోర్టు తీర్పు

రవీంద్రభారతి,ఏప్రిల్ 2 : పది సంవత్సరాలుగా తొలగించబడిన 27 బీసీ కులాలను కలుపుటకు ఎన్నో పోరాటాలు చేశామని, ఆ పోరాటల ఫలితమే నేడు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తుది తీర్పు వెలువడనున్నదని తెలంగాణ రాష్ట్ర తొలగించబడిన 27 బీసీ కులాల పోరాట సమితి అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ పేర్కొన్నారు. జస్టిస్ నరసింహ, అరవింద్‌కుమార్ ఆధ్వర్యంలో కోర్టులో అకారణంగా రిజర్వేషన్లు కోల్పోయిన 27 బీసీ కులాల తరపున ప్రఖ్యాత న్యాయవాదులు చౌహాన్, శేషాద్రి నాయుడులు హాజరవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపున బీసీ బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, ఇతర అధికారులు ఢిల్లీ వచ్చి ఉన్నారని రామకృష్ణ తెలిపారు.

గోల్కొండ ఫోటాబజార్‌లో ఇఫ్తార్ విందుకు ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ముఖ్య అతిథిగా విచ్చేసి ఉపవాసదీక్షను విరమించారు. కార్యక్రమంలో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్, జీహెచ్ ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్, పాల్గొన్నారు. - మెహిదీపట్నం

బహుజన వీరుడు సర్వాయి పాపన్న

నివాళులర్పిస్తున్న తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు

సర్వాయిపాపాన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సుభాష్‌పటేల్,కార్పొరేటర్ ఉమా, తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 2 : బహుజన వీరుడు సర్వాయి పాపన్న అని, సామాజిక లక్ష్యసధనే పాపన్నకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్ అన్నారు. చిక్కడపల్లి కమిటీ రాష్ట్ర కార్యాలయంలో సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కమిటీ నాయకులు పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. కమిటీ చైర్మన్ బాలరాజ్‌గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గౌడలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గౌడలకు వైన్ షాపుల్లో 25 శాతం వాటా కల్పించాలన్నారు. సమన్వయ కమిటీ కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తో పాటు అన్నిపార్టీలు ఒక్క టికెట్ కూడా కేటాయించకుండా గౌడలకు అన్యాయం చేశాయన్నారు. కాంగ్రెస్ రెడ్డిలతో నిండిపోయిందని విమర్శించారు. కార్యక్రమంలో కమిటీ వర్కింగ్ చైర్మన్ ఎలికట్టే విజయ్‌కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ గడ్డమీది విజయ్‌కుమార్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగౌని వెంకటేశ్ గౌడ్, హర్షవర్ధన్ గౌడ్, గౌడ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

శ్రామికులకు రాజ్యం వచ్చిననాడే నిజమైన నివాళి

చిక్కడపల్లి,ఏప్రిల్ 2 : సంపద సృష్టించే శ్రామికులకు రాజ్యం వచ్చిన నాడే సర్వాయి పాపన్నకు నిజమైన నివాళి అని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణ అన్నారు. కల్లుగీత కార్మిక సంఘం,టీపీఎస్‌కే ఆధ్వర్యంలో మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సభ ను నిర్వహించారు. కార్యక్రమంలో టీపీఎస్‌కే నాయకులు భూపతి వెంకటేశ్వర్లు, టీపీఎస్‌కే నాయకులు జి.రాములు, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.శ్రీరామ్ నాయక్ పాల్గొన్నారు.

అంబర్‌పేట, ఏప్రిల్ 2 : సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి (ఆత్మ బలిదాన దినోత్సవం) కార్యక్రమాన్ని మంగళవారం బీజేపీ బాగ్‌అంబర్‌పేట డివిజన్ ప్రధాన కార్యదర్శి రోహిత్ రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో బుర్జుగల్లీలోని గౌడ సంఘం భవనం వద్ద నిర్వహించారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్ పాల్గొని పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు, మాజీ కార్పొరేటర్ అడప చంద్రమౌళి, సి.కృష్ణాగౌడ్, డివిజన్ అధ్యక్షుడు చుక్క జగన్, ప్రధాన కార్యదర్శి కోడూరు సురేశ్, సీనియర్ నాయకులు పి.గోవర్ధన్‌రెడ్డి, సి.వినోద్‌యాదవ్ పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న వర్ధంతి

కాచిగూడ, ఏప్రిల్ 2 : సర్దార్ సర్వాయిపాపన్న వర్ధంతి సందర్భంగా సుభాష్ పటేల్ ఆధ్వర్యంలో మంగళవారం నింబోలిఅడ్డా చౌరస్తాలో సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్, ఆనంద్‌గౌడ్, కన్నె రమేశ్ యాదవ్, కృష్ణాగౌడ్, శ్యామ్‌రాజ్, సూర్యప్రకాశ్‌సింగ్, అరవింద్, కృష్ణకుమార్, రవీందర్‌గౌడ్, సంతోష్, భీంరాజ్, రవి యాదవ్ పాల్గొన్నారు.

నింబోలిఅడ్డాలో అన్నదానం..

పాపన్న వర్ధంతి సందర్భంగా జై గౌడ్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నింబోలిఅడ్డాలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రామారావుగౌడ్, సత్యంగౌడ్,నారాయణగౌడ్, మధుసూదన్‌గౌడ్, రాజేశ్‌గౌడ్, అనంద్‌గౌడ్, రామ్మోహన్‌గౌడ్ పాల్గొన్నారు.

పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్

ఎమ్మెల్యే సహకారంతో పనులు పూర్తి

గోల్నాక డివిజన్ నింబోలిఅడ్డాలోని రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు కుంగిపోవడంతో ఆ దారి గుండా పోయే పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు బాగుచేయాలని స్థానికులు మంగళవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు పి.సంతోష్ కుమార్ జీహెచ్ఎంసీ సిబ్బందితో కుంగిన రోడ్డును బాగుచేయించారు. కార్యక్రమంలో డీఈ రఘు, ఏఈ సబిత, స్థానికులు పాల్గొన్నారు. - కాచిగూడ, ఏప్రిల్ 2

ఆస్తిపన్ను వసూలు 116 శాతం

అంబర్‌పేట డీసీ, అధికారులను అభినందించిన కమిషనర్

అంబర్‌పేట, ఏప్రిల్ 2 : ఈ ఏడాది ఆస్తిపన్ను వసూలులో అంబర్‌పేట సర్కిల్ రికార్డు బ్రేక్ చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం(మార్చి 31) ముగిసే సమయానికి 116 శాతం పన్నును వసూలు చేసింది. రూ.53.65 కోట్ల పన్ను వసూలు టార్గెట్‌గా ఉండగా, రూ.62.11 కోట్ల పన్ను వసూలైంది. డీసీ మారుతి దివాకర్ నేతృత్వంలో ఏఎంసీలు, బీసీలు, టీఐలు కలిసికట్టుగా టార్గెట్‌ను మించి పన్ను వసూలు చేశారు. ఈ సందర్భంగా జీహెచ్ ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్ డీసీ, ఇతర రెవెన్యూ సిబ్బందిని అభినందించారు.

ఆస్తి పన్ను చెక్కులను తీసుకుంటున్న డీసీ మారుతిదివాకర్

జీవీఆర్ ఆత్మీయ పురస్కారాలు ప్రదానం

ముషీరాబాద్, ఏప్రిల్ 2 : జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో వివిధ రంగాల ప్రముఖులకు జీవీఆర్ ఆత్మీయ పురస్కారాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ సలహాదారు డాక్టర్ కె.వి. రమణాచారి ముఖ్యఅతిథిగా విచ్చేసి.. వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న రామరాజు లక్ష్మి, వి.వి.రాఘవరెడ్డి, శ్రీమల్లిక్, తిరుమలేశ్వరావు, సినీ నటి రాగిణి, నృత్య గురువులు కె.నిర్మల, అపర్ణలకు పురస్కారాలను అందచేశారు. లయన్ చిల్లా రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సి.రామకృష్ణ, లంక లక్ష్మీనారాయణ, రామరాజు శ్రీనివాసరావు, కొండపాక కృష్ణమాచార్య, గిడుగు కాంతికృష్ణ, కె.విజయలక్ష్మి, వి.శైలజ, జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ చైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి, ఎస్.రామసుబ్రహ్మణ్యం నృత్యకళాకారులు ఐశ్వర్య, శిరీష పాల్గొన్నారు.

పురస్కారగ్రహీతలతో ప్రభుత్వ మాజీ సలహాదారు రమణాచారి

కళాశాలల సమస్యలను పరిష్కరించాలి

అబిడ్స్, ఏప్రిల్ 2 : ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ ప్రైవేట్ కళాశాలల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీశ్ కోరారు. జాతీయ మ్యానిఫెస్టో కమిటీ సభ్యులుగా నియమితులైన ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబును గాంధీభవన్‌లో కలిసి వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి మ్యానిఫెస్టోలో పొందుపర్చిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, డిగ్రీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ పార్థసారథి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం సమర్పించిన రాష్ట్ర జూనియర్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీశ్



సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అంబర్‌పేట అసెంబ్లీ, గోల్నాక డివిజన్ పెర్ల్ గార్డెన్‌లో జరిగిన ఇఫ్తార్ వేడుకల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్ అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి పాల్గొన్నారు. ఉపవాస దీక్ష అనంతరం కర్జూరాలు, ద్రాక్ష పండ్లను ముస్లిం సోదరులకు తినిపించి ఉపవాసం విరమింపజేశారు. అనంతరం పద్మారావు గౌడ్ మాట్లాడుతూ రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలు, కఠిన నియమవాళిని అనుసరిస్తూ పాటిస్తారన్నారు. - అంబర్‌పేట, ఏప్రిల్ 2

ఇఫ్తార్‌తో స్నేహభావం పెరుగుతుంది

ఇఫ్తార్‌తో స్నేహసౌభ్రాతృత్వాలు పెంపొందుతాయని కరాటే మాస్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి అన్నారు. జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. హిందువులు, ముస్లింలు పరస్పరం పర్వదినాల్లో పాల్గొని సంఘీభావం తెలుపుకోవడం అనాదిగా వస్తున్న ఆచారమన్నారు. - కాచిగూడ, ఏప్రిల్ 2

హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలతను కార్పొరేటర్లు సన్మానించారు. బేగంబజార్‌లో ఆమెను జాంబాగ్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్, బేగంబజార్ కార్పొరేటర్ జి.శంకర్ యాదవ్, గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వి.పాండు యాదవ్, గోషామహల్ కార్పొరేటర్ లాల్‌సింగ్, గన్‌ఫౌండ్రి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ, జియాగూడ కార్పొరేటర్ దర్శన్ ఆమెను సన్మానించారు. - అబిడ్స్, ఏప్రిల్ 2

అనాథ పిల్లల సమస్యలు పరిష్కరించాలి

సచివాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను కలిసి అనాథ పిల్లల సమస్యలను పరిష్కరించాలని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్ కోరారు. అనాథ పిల్లలకు పైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కోటాను ఏర్పాటు చేయాలని కోరారు. వలస కూలీల కుటుంబాలకు చెందిన పిల్లల కోసం ప్రభుత్వం తరపున హాస్టళ్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పేద మహిళలకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సీతక్కను ఆనంద్‌కుమార్ గౌడ్ కోరారు. - అబిడ్స్, ఏప్రిల్ 2

మద్యం బాటిళ్లు స్వాధీనం

కాచిగూడ, ఏప్రిల్ 2 : పార్లమెంట్ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మద్యం బాటిళ్లను విక్రయిస్తున్న వ్యక్తిపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై హెచ్.నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గోల్నాకలోని భాగ్యనగర్‌కు చెందిన ఆనంద్‌కుమార్ ఇంట్లో మద్యం బాటిళ్లు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నాడు. సమాచారం అందుకున్న ఎస్సై ఘటన స్థలానికి చేరుకుని అతడి నుంచి 16 క్వార్టర్ బాటిళ్లను మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

రేషన్ బియ్యం తరలింపు.. యువకుడిపై కేసు నమోదు

కాచిగూడ, ఏప్రిల్ 2 : రేషన్ బియ్యం తరలిస్తున్న యువకుడిపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై హెచ్.నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణానగర్‌కు చెందిన మహ్మద్ సల్మాన్ తక్కువ ధరకు రేషన్ బియ్యం తీసుకుని ఇంట్లో నిల్వ ఉంచి, ఎక్కువ ధరకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నాడు. మంగళవారం గోల్నాక డివిజన్‌లో రేషన్ బియ్యాన్ని అమ్ముతుండగా సమాచారం తెలుసుకున్న కాచిగూడ పోలీసులు 180 కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

కాచిగూడ, ఏప్రిల్ 2 : రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి కథనం ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి (55) మంగళవారం మనస్థాపంతో యాకత్‌పుర – ఉప్పుగూడ రైల్వేస్టేషన్ల మధ్య ఎంఎంటీఎస్ కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

విద్యార్థినులు ప్రతిభ కనబర్చడం అభినందనీయం

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 2 : రాష్ట్రస్థాయిలో జరిగిన క్రీడల్లో ఉస్మానియా వైద్య కళాశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబర్చడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర కుమార్ అన్నారు. మంగళవారం కళాశాల ఆవరణలో క్రీడల్లో ప్రతిభ కనబర్చిన వారిని సన్మానించి అభినందించారు.ఆయన మాట్లాడుతూ.. వరంగల్ కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో 37 కళాశాల విద్యార్థినులు పాల్గొనగా చెస్, ఫుట్‌బాల్, టెన్నిస్‌లో మొదటి, రెండవ స్థానాలను దక్కించుకోవడం హర్షణీయం అన్నారు. రాష్ట్రస్థాయిలోనే ఓవరాల్ చాంపియన్‌షిప్‌లో మూడో స్థానంలో ఉస్మానియా మెడికల్ కళాశాల నిలిచిందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టకీయుద్దీన్, డాక్టర్ కిరణ్మయి, అనాటమీ ప్రొఫెసర్ డాక్టర్ పద్మావతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆనంద్, పీడీ సందీప్ పాల్గొన్నారు. ఎస్‌పీఎం డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ విద్యార్థులకు వరల్డ్ హెల్త్ డేను పురస్కరించుకొని జాతీయ స్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఏప్రిల్ 7న ప్రశంసా పత్రాలను అందజేయనున్నట్లు ఎస్‌పీఎం ప్రొఫెసర్ కంచె భవాని తెలిపారు. పోటీలను అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ మిషా, డాక్టర్ శ్రీలత నిర్వహించారని తెలిపారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చిన వైద్య విద్యార్థినులను సన్మానించి అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర కుమార్

తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

మెహిదీపట్నం, ఏప్రిల్ 2 : రంజాన్ మాసంలో ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. మంగళవారం టోలిచౌకి ఎమ్మెల్యే కార్యాలయం వద్ద టోలిచౌకి, గోల్కొండ, నానల్‌నగర్ డివిజన్ల నాయకులు నీటి సమస్యపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. నీటి సరఫరా సక్రమంగా లేక నీళ్ల కోసం ఇబ్బందులు కల్గుతున్నాయని ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే జలమండలి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి నీటి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

కలుషిత నీటి సరఫరాను అరికట్టండి

ప్రజలకు కలుషిత నీటి సరఫరా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంఐఎం ఎమ్మెల్సీ రహమత్ అలీ బేగ్ అన్నారు. మంగళవారం మల్లేపల్లి ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్, జలమండలి మేనేజర్ చారిలతో కలిసి ఎమ్మెల్సీ పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు నీరు కలుషితం అయి వస్తుందని, దీంతో తాము ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారు. దీనిపై ఎమ్మెల్సీ రహమత్ బేగ్ జలమండలి మేనేజర్ చారికి కలుషిత నీటి సరఫరాను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కలుషిత నీటి సమస్యకు పరిష్కారం

అంబర్‌పేట, ఏప్రిల్ 2 : బాగ్‌అంబర్‌పేట డివిజన్ మందులబస్తీ, రహత్‌నగర్‌లలో కలుషిత తాగునీరు సరఫరా జరుగుతుందని స్థానికులు కార్పొరేటర్ బి.పద్మకు ఫిర్యాదు చేయడంతో మంగళవారం ఆమె ఆయా ప్రాంతాలను సందర్శించారు. వాటర్‌వర్క్స్ మేనేజర్ మాజిద్‌ను పిలిపించి సమస్యను వెంటనే పరిష్కరించాలని చెప్పి, దగ్గరుండి పనులు చేయించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బి.వెంకటరెడ్డి, మిర్యాల శ్రీనివాస్, శ్రీకాంత్‌చౌదరి, మహేష్ యాదవ్, మహ్మద్ హజార్ పాల్గొన్నారు.

కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్‌తో మాట్లాడుతున్న టోలిచౌకి, గోల్కొండ, నానల్‌నగర్ డివిజన్ల నాయకులు

ఎమ్మెల్సీ రహమత్ అలీ బేగ్‌తో మాట్లాడుతున్న జాఫర్‌ఖాన్, జలమండలి అధికారులు

మందులబస్తీలో వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పద్మవెంకటరెడ్డి

మేరు కులస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

నామినేటెడ్ పదవుల నియామకాలలో మేరు కులస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని టీపీసీసీ ఓబీసీ సెల్ సీనియర్ జనరల్ సెక్రటరి పొల్కం శ్రీనివాస్ మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవించారు. కార్యక్రమంలో ఆదిమూలం శంకర్, పొల్కం వినయ్‌రాజ్, దశరథ్, శివకుమార్ పాల్గొన్నారు. - అబిడ్స్, ఏప్రిల్ 2

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో షహీద్ దివస్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సృజన హాజరయ్యారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరుల త్యాగానికి గుర్తింపుగా షహీద్ దివస్ నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్–1. కుమారస్వామి, ఎన్ఎస్ఎస్–2 డాక్టర్ బి.శ్రీధర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మాధవి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మట్ట శేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. - చిక్కడపల్లి, ఏప్రిల్ 2

ఉప్పుగూడలో గంజాయి పట్టివేత

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 2: సైబరాబాద్ ఎస్‌వోటీ శంషాబాద్ టీం, ఛత్రినాక పోలీసులు సంయుక్తంగా దాడిచేసి, భారీ ఎత్తున గంజాయి పట్టుకున్నారు. ఇద్దరు మహిళలను అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు. ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం తెలిపిన కథనం ప్రకారం.. ఉప్పుగూడలో శ్రీనివాస్ చారి పాత నేరస్తుడు. అతడిపై వేర్వేరు పీఎస్‌ల పరిధిలో 30 కేసులు ఉన్నాయి. ప్రస్తుతం అతడు సంతోష్‌నగర్‌లో ఉంటూ.. తరచూ మచిలీపట్నం వెళ్లి వస్తుంటాడు. విశ్వసనీయ సమాచారం మేరకు శ్రీనివాస్ చారిపై పోలీసులు నిఘా పెట్టారు. మంగళవారం ఉదయం శ్రీనివాస్‌చారి ఇంట్లో ఉండగా.. శంషాబాద్ ఎస్‌వోటీ టీంతో పాటు ఛత్రినాక పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 14 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల రాకను గమనించిన ప్రధాన నిందితుడు శ్రీనివాస్ చారి తప్పించుకొని పారిపోయాడు. శ్రీనివాస్ చారి తల్లి పద్మ(60), చెల్లెలు శిరీషా (23)ను పోలీసులు అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.5 లక్షల వరకు ఉంటుందని, నిందితుల వద్ద నుంచి ఓ కారు, రెండు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకుని, కేసును దర్యాప్తు చేస్తున్నారు.

కామర్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

కాచిగూడ, ఏప్రిల్ 2 : కామర్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని, బ్యాంకింగ్ రంగం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ డాక్టర్ చంద్రుడు చిలుకూరు అన్నారు. వెంకటేశ్వర కళాశాల కామర్స్ ఆధ్వర్యంలో 'వాణిజ్యశాస్త్రం–ఉద్యోగ అవకాశాలు' అనే అంశంపై మంగళవారం సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పమ్మి సుధాకర్‌రెడ్డి, డాక్టర్ ఎస్.సూర్యప్రకాశ్, కృష్ణారెడ్డి, గీతారామ్ నామే రాగినీసింగ్, సావిత్రి, అనుపమ, అపర్ణ,రమణాచారి, ప్రియాంక, సిబ్బంది పాల్గొన్నారు.